పాఠశాలల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో వాసవి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

నిర్మల్ అర్బన్, మార్చి 12 : నిర్మల్ పట్టణం లోని వాసవి ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులు ఉన్నత తరగతిలోకి వెళ్లేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వ హించినట్లు ప్రిన్సిపాల్ సుహాసిని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యలో డిగ్రీ (పట్టాలు) పొందేటప్పుడు వేసుకునేలాంటి దుస్తులను ధరించి గ్రాడ్యుయేషన్ దినోత్సవంతో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఉపన్యా సాలు, పాటలు ఆహూతులందరినీ ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ పోతారెడ్డి, మోహన్‌రెడ్డి, లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్‌పన్ పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న వైద్యులు

బచ్‌పన్ పాఠశాలలో వార్షికోత్సవం

నిర్మల్ పట్టణంలోని ఆర్‌కే కన్వెన్షన్‌లో మంగ ళవారం బచ్‌పన్ సంస్కార్ పాఠశాల గ్రాడ్యు యేషన్, వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సంతోష్‌రాజ్, రంజిత హాజరై మాట్లాడారు. పిల్లలకు చదు వుతో పాటు ఆటలు ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అయ్యన్నగారి రచన, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో చదువుతోనే గుర్తింపు


ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న పదో తరగతి విద్యార్థులు, నృత్యం చేస్తున్న విద్యార్థినులు

దస్తురాబాద్,మార్చి12 : సమాజంలో చదువు తోనే గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యా యుడు గంగాధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగ ళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ అనేది మన లోనే ఉంటుందని, ఎవరో చెబితే రాదన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో 10/10 జీపీ సాధించాలని సూచించారు. ఉన్నత చదువులు చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యా ర్థులు చేసిన నృత్యాలు ఆహూతులను ఆకట్టు న్నాయి. అంతకుముందు ప్రధాన ఉపాధ్యా యుడితో పాటు, ఉపాధ్యాయులు, సీఆర్పీ, అటెండర్‌ను పదో తరగతి విద్యార్థులు శాలు వాలు కప్పి సత్కరించారు. ఇక్కడ ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న డీఈవో రవీందర్ రెడ్డి

-డీఈవో రవీందర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, మార్చి 12 : ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వ హించాలని డీఈవో రవీందర్‌రెడ్డి ఆదేశించారు. మంగళ వారం నిర్మల్ పట్టణంలోని జేవీఎన్‌ఆర్ పాఠశాలలో పది పరీ క్షలకు సంబంధించి సీఎస్, డీవోలతో సమావేశాన్ని నిర్వ హించి మాట్లాడారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచిం చారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించరని చెప్పారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలను పకడ్బం దీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8923 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, వీరి కోసం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్ర మంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ పద్మ, ఎంఈ వోలు తదితరులు పాల్గొన్నారు.

గురువులకు మంచి పేరు తేవాలి

విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

కడెం, మార్చి 12: విద్యార్థులు కష్టపడి చదివి, మంచి ఫలా తాలు సాధించి గురువులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని లింగాపూర్ గ్రామానికి చెందిన ఉపా ధ్యాయుడు కుర్ర గంగాధర్ (డజ్జు) యాదవ్ సూచించారు. మండలంలోని లింగాపూర్‌లో మహాశివరాత్రి సందర్భంగా డజ్జు తాత కుర్ర శివయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు సాంస్కృ తిక, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక, జడ్పీ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, కంపాస్ బాక్సులు, విద్యార్థులకు కావాల్సిన సామగ్రిని వితరణ చేశారు. అలాగే శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులకు రూ. 6,700 విలువైన సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బచ్చు వెంకటరమణ, కూచనపెల్లి శ్రీనివాస్, లింగాపూర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి మహేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ జెట్టి రాజు, ఉపాధ్యాయులు ప్రణయశీల, కావ్య, గంగారాం, యువజన సంఘం నాయకులు ఉప్పు లూటి నరేశ్, గంగన్న, చారి, రాజు, ముత్తినేని రమేశ్, రామ గిరి రంజిత్, శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ గనగోని నిశితావిజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

తానూర్, మార్చి 12 : బెల్‌తరోడ గ్రామానికి చెందిన బెంద్రి వాడ్ పోశెట్టి (45) చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పోశెట్టి కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి గ్రామ శివా రులోగల పెట్రోల్‌బంక్ వెనకాల ముళ్ల చెట్టుకు ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.

మక్క కంకులకు నిప్పు

భైంసాటౌన్, మార్చి, 12: దేగాం గ్రామానికి చెందిన పీ సాయినాథ్ తనకున్న 1.30 ఎకరం భూమిలో మక్కపంటను సాగు చేశాడు. పంట చేతికి రావడంతో మక్క కంకులను కోసి పొలంలో మూడు, నాలుగు చోట్ల నూర్పిడి కోసం కుప్పలుగా ఉంచాడు. మంగళవారం ఉదయం పంట పొలానికి వెళ్లి చూడగా మక్క కంకులన్నీ తగులబెట్టి ఉన్నాయి. సుమారు 30 క్వింటాళ్ల పంట నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. పంటను తగులబెట్టిన నిందితులను గుర్తించి పరిహారం అందిం చాలని అధికారులను కోరాడు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఖానాపూర్, మార్చి 12: ఖానాపూర్ మున్సిపల్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని చైర్మన్ రాజురా చిన్నం సత్యం హెచ్చరించారు. మంగళవారం ఉదయం మున్సి పల్ కార్యాలయం వద్ద విధులకు హాజరైన వారి వివరాలను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ, మున్సిపల్ పార్కుల్లో పరిశుభ్రత పాటించడంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

లంగ్డాపూర్‌లో వైద్య శిబిరం

సోన్, మార్చి 12: నిర్మల్ మండలం లంగ్డాపూర్‌లో నిజామా బాద్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మోహన్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో వైద్యులు రవి, కావ్య, అనిల్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కడెం, మార్చి 12: మండల సాధారణ సర్వసభ్య సమావే శాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, ఎంపీడీవో అరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వ హించే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, అధికా రులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎంపీడీవోకు సన్మానం

ముథోల్, మార్చి, 12 : ముథోల్‌లో ఎంపీడీవో రాములును కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మండలాభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఇక్కడ కాంగ్రెస్ ఇన్‌చార్జి గంగారెడ్డి, ఎంపీ టీసీ ఆత్మస్వరూప్, సాయారెడ్డి, గోవింద్ పటేల్ ఉన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ అర్బన్, మార్చి 12 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సూచించారు. గృహ జ్యోతి పథకం కోసం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో స్వీకరిస్తున్న దరఖాస్తుల కేంద్రాన్ని మంగళవారం ఆయన పరి శీలించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు బారులు తీర డంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాజును ఆదేశించారు. మున్సి పల్ అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సారంగాపూర్, మార్చి 12: మండలంలోని బోరిగాం, దుర్గానగర్ గ్రామాల్లో మంగళవారం సీసీ రోడ్డు పనులకు స్థానిక నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాల అభివృదికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఇక్కడ బీజేపీ మండలాధ్య క్షుడు కరిపె విలాస్, ఎంపీటీసీ సురేఖ, నాయకులు గణపతి, చంద్రప్రకాశ్‌గౌడ్, మంతెన గంగారెడ్డి, సిందికర్ సాహెబ్‌రావు, సామల వీరయ్య, ముత్యంరెడ్డి, శేఖర్, మహేశ్‌రెడ్డి, రంజిత్, సంతోష్, రతన్, ఉదయ్‌సింగ్ పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షలు ప్రారంభం

కుంటాల, మార్చి 12: మండలంలోని భక్తులు సారంగాపూ ర్‌కు చెందిన నాగభూషణ్ గురుస్వామి ఆధ్వర్యంలో 41 రోజుల హనుమాన్ దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో గణపతి, నవీన్, లక్ష్మణ్, సురేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జిల్లా అధికారులకు సత్కారం

నిర్మల్ టౌన్, మార్చి12: జిల్లా రవాణాశాఖాధికారిగా బాధ్య తలను చేపట్టిన దుర్గాప్రసాద్‌తో పాటు ఎంవీఐలుగా బదిలీపై వచ్చిన మహేందర్, ముర్తుజాను మంగళవారం కార్యాల యంలో ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్, నాయ కులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వాహేద్, ఇమ్రాన్, ఇమామ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి12: నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశా లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమ సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమ ర్పించారు. ఈ నెల 31 వరకు ఒప్పంద గడువు పూర్తవుతుం డడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులను రెన్యువల్ చేయా లని కోరారు. ఉద్యోగులను డీఎంఈ పరిధిలోకి తీసుకోవాల న్నారు. తమను విధులనుంచి తొలగిస్తే తమ కుటుంబాలు వీధిన పడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి విధుల్లో కొనసాగించాలని కోరారు.

మామిడి రైతులకు అవగాహన

కుంటాల, మార్చి, 12: మామిడిలో పూత, పిందె రాలడం , వాటి నివారణ చర్యలపైన రైతులకు సంగారెడ్డి పండ్ల పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర మండల కేంద్రంలోని రైతు వేది కలోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. అధిక ఉష్ణోగ్రత- ప్రస్తుత పొలంలో పంటలకు నష్టం విష యంపై జగిత్యాల ఏడీఆర్ శ్రీనివాస్ వివరించారు. అంతకు ముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వారానికి రెండు సార్లు స్థానిక రైతు వేదికలో జరిగే ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఏవో సోమలింగారెడ్డి కోరారు. ఇక్కడ ఏడీఏ వీణ, భైంసా ఏవో రాంచందర్, కుభీర్ ఏవో వికార్‌హై మద్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

భైంసాటౌన్, మార్చి 12 : వానల్‌పాడ్‌లో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, సామాజిక భద్రతా పథకాలు, ఇన్సూరెన్స్, పొదుపు సంఘాలు, సైబర్ నేరా లపై సమగ్రంగా వివరించారు. కౌన్సెలర్లు రవీందర్, రమేశ్, కార్యదర్శి చాట్ల గాయత్రి, కారోబార్ నారాయణ పాల్గొన్నారు.

జీరో బిల్లుల కోసం తిప్పలు


జీరో బిల్లు కోసం దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన మండలవాసులు

భైంసాటౌన్, మార్చి, 12: రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే లబ్ధిదారులకు ఈ నెల నుంచి జీరో బిల్లు వస్తుందని ప్రకటించినా చాలా మందికి పాత పద్ధతిలోనే కరెంటు బిల్లు వచ్చింది. దీంతో మంగళవారం భైంసా ఎంపీ డీవో కార్యాలయం వద్ద లబ్ధిదారులు తమ వివరాలు నమోదు చేయించేందుకు బారులు తీరారు. మండలంలోని 30 గ్రామాలకు ఒకే సెంటర్ కేటాయించడంతో గంటల తరబడి వరుసలో వేచి ఉండాల్సి వస్తుందని పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గడ్డి విత్తనాల పంపిణీ

ఖానాపూర్ రూరల్, మార్చి 12 : మండ లంలోని పలు గ్రామాల్లో మంగళవారం డ్రీమ్ సొసైటీ, రిలియన్స్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో రైతులకు బహు వార్షిక గడ్డి విత్త నాలు పంపిణీ చేశారు. సింగాపూర్, బావా పూర్, పాత తర్లపాడు, సత్తనపల్లి, ఎర్వచిం తల్, బీర్నంది, పాత ఎల్లాపూర్‌లోని డెయిరీ రైతులకు అవగాహన కల్పించారు. డ్రీమ్ సొసైటీ కోఆర్డినేటర్ చిన్నయ్య గత నెలలో రైతులకు అందించిన గడ్డి క్షేత్రాలను పరిశీ లించారు. కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

నర్సరీలపై ప్రత్యేక దృష్టి

తానూర్, మార్చి 12 : గ్రామాల్లోని నర్స రీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో మోహన్‌సింగ్ పంచాయతీ కార్య దర్శులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచా యతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు ముదురు తున్న సందర్భంగా మొక్కలకు సరైన సమ యంలో నీరందించి రక్షించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత పడాలని సూచించారు. ఇంటి పన్ను వందశాతం వసూలు చేయాలని తెలిపారు. ఇక్కడ మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక డంప్ స్వాధీనం

నర్సాపూర్ (జీ) మార్చి 12: అర్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 55 ట్రాక్టర్ల ఇసుక డంపులను పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు మంగళ వారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అక్ర మంగా ఇసుకను నిల్వ చేసినా, రవాణా చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో ఇసుకను వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. మైనింగ్ అధి కారి క్రాంతికుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ హన్మాండ్లు, ఆర్ఐ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి పద్మ పాల్గొన్నారు.

పనిచేయని ఫోన్లతో సర్వే ఎలా చేయాలి?

నిర్మల్ టౌన్, మార్చి 12: జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ఇచ్చిన స్మార్ట్‌ఫోన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తు తున్నాయని, వీటితో సర్వే ఎలా చేపట్టాలని అంగన్‌వాడీలు ప్రశ్నించారు. స్మార్ట్ ఫోన్ల స్థానంలో టాబ్‌లు కేటాయించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా జిల్లాలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్ఠువ్యాధి సర్వే చేయా లని అధికారులు సూచిస్తున్నారని చెప్పారు. పనిచేయని ఫోన్లతో ఎలా సర్వే చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఫోన్ సిగ్నల్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు గంగమణి, రాజమణి, వందన, స్వరూప, వర్ణమాల, విజయలక్ష్మి, లలిత, శైలజ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

నిర్మల్ టౌన్, మార్చి12: రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయా లని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమిం చుకోవాలి కోరుతూ సీఐటీయూ అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వం ఉద్యోగులపై పారదర్శకత పేరుతో పనిభారం పెంచుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని ఆరోపించారు. అనంతరం అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, లలిత, శైలజ, స్వరూప, భాగ్యలక్ష్మి, వందన, రాజమణి, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

సోన్, మార్చి 12: ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో గోవింద్ సూచించారు. మంగ ళవారం సోన్ మండలం న్యూవెల్మల్, బొప్పారంలో ఉపా ధిహామీ పనులు, నర్సరీని పరిశీలించి కూలీలతో మాట్లా డారు. ఎండలు మండుతున్నందున ఉదయం వేళల్లో పని చేయాలని సూచించారు. ఎక్కువ పని చేసి ఎక్కువ డబ్బు లను పొందాలని తెలిపారు. అనంతరం సీసీ రోడ్డు, డ్రైనేజీలను పరిశీలించి జీపీల్లో రికార్డులు తనిఖీ చేశారు. ఎంపీడీవో సురేశ్, ఏపీవో మంజుల, ప్రత్యేకాధికారి రాజ మల్లు, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, టీఏ సంధ్య ఉన్నారు.

కిష్టాపూర్‌లో చోరీ

లోకేశ్వరం, మార్చి, 12: కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొండూరు సురేశ్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి సోమవారం బన్నపల్లిలో శుభకార్యానికి వెళ్లారు. మంగళ వారం ఉదయం వచ్చి చూసేసరికి సురేశ్, అతడి తమ్ముడు నవీన్ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో గల 15 గ్రాముల బంగారం, నగదు దుండగులు అపహరించారు. కొండూరు సురేశ్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇండ్లు దగ్ధం

లోకేశ్వరం, మార్చి, 12 : వట్టోలి గ్రామంలో మంగళ వారం షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇండ్లు పూర్తిగా కాలిపో యాయి. శివరాత్రి ఎగ్గం పెద్దభూమన్న, ఎగ్గం నడిపి సాయన్నకు చెందిన ఇండ్లలో బట్టలు, టీవీ, వస్తువులు, లాప్‌టాప్, బంగారం, వెండి, డబ్బులు కాలిపోయాయి. మొత్తం రెండిళ్లలో రూ. 32 లక్షల వరకు ఆస్తినష్టం వాటి ల్లినట్లు బాధితులు తెలిపారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు.

భూదాత కూతురికి సత్కారం

కుభీర్, మార్చి 12 : ఇటీవల ప్రకటించిన టీఆర్టీ, జేఎల్ ఉద్యోగాలకు ఎంపికైన కుభీర్‌కు చెందిన దొంతుల లింగన్న కూతురు అనితను మంగళవారం కళాశాలలో శాలువా, పూలమాలలతో సత్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళా శాలకు రూ.2కోట్ల విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన లింగన్న కూతురుకు రెండు ఉద్యోగాలు రావడం హర్షణీయ మన్నారు. ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకులు ఉన్నారు.

గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి

నిర్మల్ టౌన్, మార్చి 12: గల్ఫ్ బాధితులను అదుకు నేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రవాసమిత్ర యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందించి నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశీ పరికిపండ్ల తెలి పారు. మంగళవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాల యంలో మంత్రిని కలిసి గల్ఫ్ కార్మికుల సమస్యలను వివ రించామన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమ స్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సంఘ సభ్యులు ఉన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

పెంబి, మార్చి 12: ప్రతి గ్రామంలో వంద శాతం ఇంటి పన్నులు వసులు చేయాలని ఎంపీడీవో రమాకాంత్ ఆదే శించారు. మంగళవారం మండలంలోని గుమ్మెనఎంగ్లా పూర్ గ్రామంలో నర్సరీ, అభివృద్ధి పనులు, గ్రామ పంచా యతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకో వాలన్నారు. ఎంపీవో చిక్యాల రత్నాకర్‌రావు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

ఖానాపూర్ రూరల్, మార్చి12 : బీర్నంది మాజీ సర్పంచ్ సువర్ణ-లక్ష్మణ్‌రావు దంపతులను ఉపాధ్యా యులు మంగళవారం సన్మానించారు. హెచ్‌ఎం రమేశ్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు ప్రదానం చేసి, పరీ క్షల్లో మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ భూమేశ్, ప్రసాద్, గంగన్న, ప్రకాశ్, అరు ణశ్రీ, సంగీత, రాజశేఖర్, ప్రశాంత్, పద్మయ్య ఉన్నారు.

'ఆరోగ్య మహిళ' కొనసాగింపు

కుంటాల, మార్చి, 12: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రుతిరెడ్డి మంగళవారం తెలిపారు. కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళకు మంచి స్పందన వస్తున్నట్లు చెప్పారు. రొమ్ము క్యాన్సర్, థైరాయిడ్, మూత్ర కోశ ఇన్ఫె క్షన్స్, హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ, సంతాన , అంటు వ్యాధులు, మధుమేహం, బీపీ పరీక్షలు జని ర్వహించి శాంపిళ్లను ల్యాబ్‌కు పంపిస్తామని, దీర్ఘ కాలిక వ్యాధుల రోగులకు ఉచితంగా మందులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్ర మంలో డాక్టర్ తేజస్విని, నర్సింగ్ అధికారి సంతో షిరాణి, ఏఎన్ఎంలు సక్కుబాయి, సుజాత, ఫార్మ సిస్ట్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

దిలావర్‌పూర్, మార్చి 12: అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని తహసీల్దార్ స్వాతి ఆదేశించారు. మంగ ళవారం న్యూలోలంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అంతకు గ్రామ పంచాయతీని సందర్శించి కార్యదర్శితో మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సరఫరా, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటి పన్నులు వంద శాతం చెల్లించేలా గ్రామస్తు లను చైతన్య పర్చాలని సూచించారు. కార్యక్ర మంలో ఎంపీవో అజీజ్‌ఖాన్, ఆర్ఐ సంతోష్‌కు మార్, పంచాయతీ కార్యదర్శి శ్రావన్‌కుమార్, ప్రజా ప్రతినిధులు మంద మల్లేశ్, ఉదయ్‌గౌడ్, చిన్నయ్య, రామస్వామి తదితరులు ఉన్నారు.

జాతీయ సదస్సు కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

భైంసా, మార్చి, 12: పట్టణంలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 3, 4న జరిగే జాతీయ సదస్సు కరపత్రాలను మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సౌజన్యంతో అగ్రికల్చర్ డైవ ర్సిఫికేషన్, న్యూట్రెండ్స్ ఇన్ ఇండియన్ ఎకానమీ (వ్యవసాయ వైవిధ్యం, భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త పోకడలు) అనే అంశంపై రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులు, పరిశోధకులు, అధ్యాపకులు ఎక్కువ మొత్తంలో హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఏమైనా సందేహాలుంటే కన్వీ నర్‌ను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9908393217, 9989169243 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

భైంసా, మార్చి, 12 : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామ్మకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. భైంసా కార్యాలయంలో మంగళవారం టీపీటీఎఫ్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 317 జీవోపై కమిటీ వేయడం హర్షణీయ మని పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు రాజేశ్వర్, అజయ్, ధీరజ్, రాజేశ్వర్ ఉన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

దస్తురాబాద్, మార్చి12 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ గంగన్న సూచించారు. మండలంలోని దేవుని గూడెం,ఆకొండపేట గ్రామ పంచాయతీ కార్యాయాల్లో మంగళవారం ఈవీఎంల పనితీరుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో ఓటు ఎలా వేయాలి, యంత్రాలు ఎలా పని చేస్తాయి, మనం ఎవరికి ఓటు వేశామో తెలుసుకు నేందుకు వీవీ ప్యాట్‌లో రిసిప్ట్ ఎలా వస్తుంది తదితర అంశాలపై ఓటర్లకు సమగ్రంగా వివరించారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, దేవేం దర్, కానిస్టేబుల్ షఫీ, జూనియర్ అసిస్టెంట్లు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

నిర్మల్ చైన్‌గేట్, మార్చి12: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక స్పృహలో భాగంగా ఇద్దరు దివ్యాంగులకు మంగళవారం బ్యాంకు అధి కారులు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా బ్యాంకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుంద న్నారు. ఇందులో భాగంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ సత్యనారా యణ, బ్రాంచి మేనేజర్ నవీన్‌కుమార్, క్యాషియర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.